
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
### సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం | 1 ఆగస్టు 2025 | పేజీలు : 8



నేడు యాదాద్రి పవర్ ప్లాంట్‌కు రానున్న డిప్యూటీ సిఎం భట్టి

2





# మంచి విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం

చదువుతోనే అభివృద్ధి సాధ్యం.....
విద్యార్థులు బాగా చదువుకోవాలి
రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి
ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి భూమి పూజ

నల్గొండ జులై 31(ప్రజాజ్యోతి ప్రతినిధి): మంచి విద్యనందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అందువల్ల విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు.

3లో





పేజీ 3లో

## జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు

రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

# సాగర్ ప్రాజెక్టుకు భారీగా కృష్ణమ్మ పరవళ్ళు

- 26 క్రస్ట్ గేట్ల ద్వారా కొనసాగుతున్న వరద ఉధృతి
- సాగర్ లో రోజురోజుకు పెరుగుతున్న పర్యాటకుల సందడి
- ప్రాజెక్టు కు ఇన్ ఫ్లో 282231,క్యూసెక్కులు,
- ఔట్ ఫ్లో 244141,క్యూసెక్కులు



3లో

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ కు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది, గురువారం సాయంత్రానికి,ఇన్ ఫ్లో 282231, క్యూసెక్కులు,కొనసాగుతుంది. సాగర్ ప్రాజెక్టు నుంచి 26 రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర తెరిచి,నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,డ్యామ్ గేట్లు తెరిచి మూడు రోజులు కావస్తున్న,వరద ప్రవాహం అదేవిధంగా కొనసాగుతుంది,

# మంచి విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం

## చదువుతోనే అభివృద్ధి సాధ్యం.....

## విద్యార్థులు బాగా చదువుకోవాలి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి

## ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి భూమి పూజ

**నల్గొండ జులై 31(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మంచి విద్యనందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు,









భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అందువల్ల విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. ప్రస్తుతం మహిళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో రెండు రోజుల్లో తాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని నెల రోజుల్లో ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో బాత్రూంలు, ఇతర సౌకర్యాలన్నీ కల్పిస్తామని తెలిపారు. కేరళలో 99.9% అక్షరాస్యత ఉండగా, మన రాష్ట్రంలో 60 శాతం ఉందని, విద్య, నైపుణ్యాలు పెంపొందింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు, అన్ని రకాల విద్యా సదుపాయాలు కల్పిస్తున్నదని అన్నారు. నర్సింగ్ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, సెల్ ఫోన్ జోలికి వెళ్ళవద్దని, ప్రజలకు మంచి సేవలు అందించాలని, సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 4 న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కనే 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాటశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, ముఖ్యంగా 20 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించనున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో 100 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించామని, ఫ్యాకల్టీ, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎల్ఎల్ఎం, ఎం ఫార్మసీ, కోర్సులు, భవనాలు మంజూరు చేశారని 2026-27 సంవత్సరంలో అడ్మిషన్లు సైతం ప్రారంభం కానున్నాయని, లా ఫార్మసీకి మంచి డిమాండ్ ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో విద్యాభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అంతేకాక గత ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెట్టినప్పటికీ గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల 6000 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నప్పటికీ మంచి విద్యను అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించినట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నర్సింగ్ కోర్స్ చాలా ఉత్తమమైనదని, వైద్యరంగంలో నర్సింగ్ అనేది మొదటి అడుగు అని అన్నారు. రోగులు ముందుగా స్టాఫ్ నర్స్ ని సంప్రదిస్తారని, డాక్టర్ కన్నా స్టాఫ్ నర్స్ ముఖ్యమని, రోగి ప్రాణాలు కాపాడటంలో స్టాఫ్ నర్స్ పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో మెడికల్ టూరిజం లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అందువల్ల నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకోవాలని, ప్రస్తుతం నిర్మించనున్న నర్సింగ్ కళాశాల భవనంలో స్టాఫ్ క్వార్టర్స్ ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి తదితరులు ఉన్నారు.

# నేడు యాదాద్రి పవర్ ప్లాంట్ కు రానున్న డిప్యూటీ సి ఎం భట్టి

## ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ కు శంకుస్థాపన, యూనిట్ -1 ప్రారంభం

**మిర్యాలగూడ, జులై 31,(ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వం మిర్యాలగూడ డివిజన్లోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కు నేడు( ఆగస్టు1) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వస్తున్నట్లు అధికారికంగా వెల్లడించారు. మంత్రులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ లతో కలిసి పాల్గొననున్నట్లు వెల్లడించారు. ప్లాంట్లో సకల సౌకర్యాలతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ కు శంకుస్థాపన చేయటంతో పాటు, 1వ యూనిట్ ను జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం 9 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరిన మంత్రులు 10 గంటలకు యాదాద్రి పవర్ ప్లాంట్ కు చేరుకుంటారు. 10:15 గంటల నుండి 11:00 వరకు ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి,11:00 గంటల నుండి 11:45 వరకు యూనిట్ -1ని ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు. 12:00 గంటల నుండి మధ్యాహ్నం1:00 గంట వరకు అధికారులతో సమీక్షా సమావేశం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహిస్తారని, 1:45 గంటలకు తిరిగి బేగంపేట వెళ్లిపోనున్నట్లు తెలిపారు.

# క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చు

## సూపర్ వైజర్ గుర్రం విజయ్ కుమార్

**నడిగూడెం ,జులై 31, ప్రజాజ్యోతి:**

నడిగూడెం మండల లోని కాగిత రామచంద్రపురంలో క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు ఆక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా సూపర్వైజర్ విజయకుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తించినట్లయితే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆరు నెలల పూర్తికాలను మందులు వాడినట్లయితే చివరి పూర్తిగా నయం అవుతుందని అన్నారు. ఈ క్యాంపులలో చేవెరి లక్షణాలు ఉన్న వారితోపాటు, 60 సంవత్సరాల పైబడిన వారు పొగాకు తాగేవారు, మద్యం సేవించే వారు, షుగర్ పేషెంట్లు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, అందరు కూడా పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో క్యాంపు పెట్టినప్పుడు వీరందరూ తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాధిని నిర్ధారించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ కృష్ణమూర్తి, ఎమ్మెల్సీ మహేశ్వరి, ఏఎన్ఎం రమాదేవి, ఆశాలు ఉమా, ధనలక్ష్మి, శుక్లావతి రమణకుమారి పాల్గొన్నారు.

# సాగర్ ప్రాజెక్టుకు భారీగా కృష్ణమ్మ పరవళ్ళు

## 26 క్రస్ట్ గేట్ల ద్వారా కొనసాగుతున్న వరద ఉధృతి

## సాగర్ లో రోజురోజుకు పెరుగుతున్న పర్యాటకుల సందడి


## ప్రాజెక్టు కు ఇన్ ఫ్లో 282231,క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 244141,క్యూసెక్కులు



**నాగార్జునసాగర్ జులై 31(ప్రజా జ్యోతి)**

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ కు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది, గురువారం సాయంత్రానికి,ఇన్ ఫ్లో 282231, క్యూసెక్కులు,కొనసాగుతుంది, సాగర్ ప్రాజెక్టు నుంచి 26 రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర తెరిచి,నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,డ్యామ్ గేట్లు తెరిచి మూడు రోజులు కావస్తున్న,వరద ప్రవాహం అదేవిధంగా కొనసాగుతుంది, సాగర్ అందాలు చూసి తిలకించేందుకు, పర్యాటకుల తాకిడి రోజు రోజుకు పెరుగుతుంది,గురువారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం ,585.20 అడుగులుగా ఉంది, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం 312.0450,టీఎంసీలు కాగా ప్రస్తుతం 298.0120 టీఎంసీల నీటి నిలువ ఉంది,ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 282231, క్యూసెక్కులు వస్తోంది.ఔట్ ఫ్లో 244141 ,క్యూసెక్కులు ,చత్రశాల ప్రాజెక్టుకి కొనసాగుతుంది,ఇదేవిధంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీరు కొనసాగితే శని,ఆదివారం,వీకెండ్ కావడంతో పర్యాటకులు భారీగా సాగర్ ను సందర్శించే అవకాశం ఉంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు కొనసాగుతుంది గురువారం సాయంత్రానికి ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 3,17,910 క్యూసెక్కుల నీరు వస్తుంది,ఔట్ ఫ్లో 282231 నీరు ప్రాజెక్టు నుండి విడుదలవుతుంది,ప్రాజెక్టు





పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు, ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 882.70 అడుగులుగా ఉంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.8070,ప్రస్తుత నీటి సామర్థ్యం 202.9673 టీఎంసీలు గా ఉంది, ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్ ఫ్లో 3,17,910, కొనసాగుతుంది,విద్యుత్ ఉత్పత్తి ద్వారా, 66,079,క్యూసెక్కులు ప్రాజెక్టు 8 క్రస్ట్ గేట్లు పది అడుగుల మేర ఎత్తి 2,16,152 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,

# జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు

## ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభం

## ప్రజలకు అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తాం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ జులై 31(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని అన్ని విభాగాలలో అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే రూపొందించి సమర్పించాల్సిందిగా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అభివృద్ధిపరిచిన డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక డయాలసిస్ కేంద్రానికి వచ్చిన నూతన వైద్య పరికరాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్ లో ఆసుపత్రి వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడంలో భాగంగా పోస్టుల భర్తీతో పాటు, ఎన్ఐసి, పిఐసి, ఆర్థోపెడిక్ తదితర అన్ని విభాగాలలో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, అలాగే బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ ఇతర సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఇందుకు కావలసిన సౌకర్యాలు,వైద్య పరికారాలపై స్పష్టంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. త్వరలోనే బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లికి, బిడ్డకు పనికి వచ్చేలా ఎం సి హెచ్ కిట్లను అందించేందుకు అన్ని వస్తువులతో కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఖాళీగా ఉన్న ఫిజీషియన్, సర్జన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఆస్పత్రికి అవసరమైన ఇతర మౌలిక వసతులు,



భవనాలు, సివిల్ పనులు, పోస్టులకు సైతం ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణ కుమారి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.



# జన సురక్ష ప్రోగ్రాం లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన సదస్సు

**గరిడేపల్లి,జూలై 31,(ప్రజా జ్యోతి):**

ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఎకౌంట్ తీసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గరిడేపల్లి బ్రాంచి మేనేజర్ సయ్యద్ నభి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కాల్వపల్లి గ్రామంలో హుజుర్ నగర్ కౌన్సిలర్ పల్లి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో జన సురక్ష ప్రోగ్రాం లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మేనేజర్ సయ్యద్ నభి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఖాతాలు తీసుకోవాలని,అదే విధంగా ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన,ప్రధాన మంత్రి జీవన జ్యోతి,అటల్ పెన్షన్ యోజన లాంటి ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని ఏదైనా ప్రమాదం జరిగితే వీటితో వచ్చే ప్రమాద భీమాతో కుటుంబ సభ్యులకు ఆర్థికంగా మంచిగా ఉండొచ్చని అన్నారు.అంతే కాకుండా ఆడ పిల్లల కోసం ప్రత్యేకంగా ప్రధాన మంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకం కొరకు కనీసం నెలకు 1000 రూపాయలు కట్టినట్లయితే ఆయా డబ్బు తన పై చదువులకు, వివాహ ఖర్చులకు సైతం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ డిఎం వెంకట నాగప్రసాద్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కార్డులను జారీ చేస్తాం.

## రేషన్ కార్డు ప్రభుత్వం నిరంతర ప్రక్రియ.

## - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**మల్లేపల్లి,జూలై 31, (ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాయి కృప ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన



ఆహార భద్రత కార్డుల మంజూరు పత్రాలను స్వయంగా పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.కొండమల్లేపల్లి మండలంలోని కొలుముంతల పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో గల బాపూజీ నగర్ లో నూతనంగా నిర్మించిన డ్రింకింగ్ వాటర్ పైప్లైన్ ను ప్రారంభించడం జరిగింది.కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ, జెబి కాలనీలో నూతనంగా నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో దేవరకొండ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు లబ్ధి పొందాలన్నా రేషన్ కార్డు ప్రామాణికం అని కానీ గత పాలకులు పదేళ్లలో ఒక్క రేషన్ కార్డులు మంజూరు చేయకుండా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెట్టిందని, ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన మాట మేరకు రేషన్ కార్డులు ఇవ్వడమే గాక రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజాసంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నామని అన్నారు, గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి చేతులు దులుపుకున్నారని కానీ ఇచ్చిన మాట మేరకు మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ ఇండ్ల నిర్మాణాలను చేపట్టారని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులతో ముఖ ముఖి లో పాల్గొన్న ప్రొఫెసర్ ప్రశాంతి



**భువనగిరి,జూలై 31(ప్రజాజ్యోతి)**

మహాత్మా గాంధీ యూనివర్సిటీ, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్,ప్రొఫెసర్ ప్రశాంతి డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాల,బిఎస్సి కెమిస్ట్రీ మరియు,లైఫ్ సైన్సెస్ విద్యార్థులతో జాగృతి కళాశాలలో ఏర్పాటుచేసిన ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ కెమిస్ట్రీ సబ్జెక్ట్ యొక్క ప్రాముఖ్యతను మరియు వివిధ రంగాల్లో గల ఉద్యోగ ఉపాధి అవకాశాలను వివరించారు.అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి సరియైన బాటలో నడుస్తూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకో వాలని,ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ. మణిపాల్ రెడ్డి కెమిస్ట్రీ,డిపార్ట్మెంట్ హెడ్ ఓ డి బి,ఎల్మా రెడ్డి,అధ్యాపకులు బి.సుధాకిషోర్ మరియు సోనీ తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**నాంపల్లి, జూలై ,30(ప్రజా జ్యోతి):**



మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం మండల ప్రత్యేకాధికారి ఎస్. ఝాన్సీ అధ్యక్షతన సాధారణ గ్రామసభ జరిగింది.ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి గ్రామసభ నిర్వహణలో మౌళిక సదుపాయాలు మంచినీటి సరఫరా, పారిశుధ్యం, కనీస అవసరాలు పలు అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పంచాయతీ అధికారులకు, కార్మికులకు ఆమె ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు యూనిఫామ్ పంపిణీ చేశారు.ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, స్థానిక పెద్దలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ,యువజన నాయకులు, మహిళా సంఘాలు, ఉద్యోగులు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి గౌడ సంఘం నాయకులు గడ్డం దశరథ గౌడ్ సాయం అందజేత

ఆత్మకూర్ ఎం జూలై 31(ప్రజా జ్యోతి) గౌడ సంఘము నాయకులు లోడి చిన్న పెంటయ్య గౌడ్ లోడి మల్లయ్య గౌడ్ తల్లి లోడి లక్ష్మమ్మ ఇటీవల చనిపోయారు. వారి కుటుంబానికి కల్లుగీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ గారు వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్ ప్రధాన కార్యదర్శి బొడిగ వెంకన్న డైరెక్టర్లు లోడి శీను గౌడ్ బూడిద నాగరాజు గౌడ్ మాజీ అధ్యక్షులు పొనగాని జహంగీర్ గౌడ్ దేవస్థాన చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్ రాగటి శ్రీను లోడి పరశురాములు లోడి శ్రీశైలం గౌడ్ పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు



# ఉద్యోగ విరమణ తర్వాత సమాజ సేవకు పాటుపడాలి...!



**మిర్యాలగూడ,జూలై 31,(ప్రజాజ్యోతి)**

: ఉద్యోగ విరమణ తర్వాత మిగిలిన జీవితం సమాజసేవకు పాటుపడాలన్నారు బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు వై.వి.గిరి లు అన్నారు. గురువారం విద్యుత్ డివిజన్ కార్యాలయంలో లైన్ మెన్ గా పనిచేసిన పుల్లయ్య, వెంకటమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థలో విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అనుభవాన్ని, సేవల్ని ఉద్యోగస్తులకు అందించి సహకరించాలన్నారు. మిగిలిన జీవితాన్ని సంతోషంగా గడుపుతూ సామాజిక సేవలో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిఇ ఎం. శ్రీనివాస చారి, ఏడిఈ కోడిరెక్క రవికుమార్, రెవిన్యూ అధికారి శ్రీనివాసరావు, టూ టౌన్ ఎఇ రవీందర్ రెడ్డి,బచ్చు రామచందర్, రాచకొండ వెంకన్న, చంద్రశేఖర్, గంజి పాండురంగ, హరికిషన్ కొండల్, పుల్లయ్య పాల్గొన్నారు.

# వర్షానికి కూలినా ఇంటి పైకప్పు

**కోదాడ టౌన్, జూలై 31( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని 26 వార్డు బస్టాండ్ పక్కన వీధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ బాగ్దాద్ నివాసం ఇటీవల కురిసిన వర్షాలకు ఇంటి పైకప్పు నీటిలో నాని ఈరోజు ఉదయం ఒక్కసారిగా కుప్ప కూలింది. సమయానికి ఇంటి ఆవరణలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇంట్లో ఉపయోగించుకునే సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయింది. ప్రభుత్వం సహకారం అందించి ఆదుకోవాలని కోరారు.



## కొల్లూరులో పౌర హక్కుల దినం పై అవగాహన

**ఆలేరు, జూలై 31(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో పౌర హక్కుల దినం పురస్కరించుకొని ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో పౌర హక్కులపై అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని స్థానిక అధికారుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అతిథులుగా తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్ లు హాజరై, పౌరులు తమ హక్కులను తెలుసుకుని వాటిని వినియోగించుకునే విధానంపై విలువైన సూచనలు అందజేశారు. మండల స్థాయి ఇతర అధికారులు కూడా కార్యక్రమానికి హాజరై తమ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.



# ఈనెల 13న జరిగే పెన్షన్ దార్ల మహాగర్జన సభను విజయవంతం చేయాలి

**చేయూత పెన్షన్ దారుల మహాగర్జనకు రంగం సిద్ధం**

**పెన్షన్ దారుల సమక్షంలో మాట్లాడుతున్న నల్ల చంద్ర స్వామి మాదిగ**

**ఆగస్టు 13న ఎల్‌బీ స్టేడియంలో లక్షలాది మందితో మహాసభ**



**ఆలేరు, జులై 31(ప్రజా జ్యోతి)**

పెన్షన్ పెంపు హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో మహాగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ ప్రకటించారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో నిర్వహించిన చేయూత పెన్షన్ దారుల చైతన్య మహాసభలో ఆయన మాట్లాడుతూ ఆయన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.6000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులకు రూ.4000 పెన్షన్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే" అన్నారు. అలాగే కండరాల క్షీణత కలిగిన వారికి రూ.15000 పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం అమలు చేస్తున్న ఫేస్ రికగ్నైజేషన్-ఐరిష్ సిస్టమ్ ద్వారా అనేక మందికి సమస్యలు తలెత్తుతున్నాయని, ఆయా పింఛన్‌దారులకు మానవతా దృక్పథంతో తక్షణమే సులభతరంగా భట్వాడ కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంమాదిగల సమస్యల పరిష్కారంతో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆరోగ్యశ్రీ పథకంలో మార్పులు, ఎస్సీ ఎస్టీలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, వితంతువుల రక్షణ, మహిళల అత్యాచార నివారణ కోసం 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డులకు బియ్యం పెంపు వంటి అనేక సమస్యలపై పోరాటం చేసి ఫలితాలను అందించిందని నల్ల చంద్ర స్వామి మాదిగ తెలిపారు. ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు స్వచ్ఛందంగా పాల్గొని ఆగస్టు 13న మహాగర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ చైతన్య సభలో మండల నాయకులు తిప్పారపు మల్లేష్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు బండ జహంగీర్, కారింగుల యాదగిరి, మల్గ సత్తయ్య, వృద్ధుల సంఘం నాయకులు మోత్కూరి రాజయ్య, రామకృష్ణ, కార్మికులు, నేత కార్మికులు, వితంతువుల హక్కుల పోరాట సమితి నాయకులు పంజాల సోమయ్య గౌడ్, తుపాకుల బాలమ్మ, సాయబోయిన లక్ష్మీ, రాజబోయిన భిక్షపతి, కుమ్మరిండ్ల సుగుణ, కమలమ్మ, నేరెళ్ల నర్సమ్మ, పల్లెర్ల అర్చన, ఎర్రోళ్ల నర్సమ్మ, బిచ్చగారి పద్మ, గంధమల్ల సాయమ్మ, గోనెలా వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన



**హాలియా,జూలై31(ప్రజా జ్యోతి) :**

విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఎన్నికలను నిర్వహించినట్లు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చైర్మన్ నిమ్మల లక్ష్మారెడ్డి తెలిపారు.గురువారం పాఠశాలలో స్టూడెంట్ అకాడమిక్ యాక్టివిటీ లో భాగంగా స్కూల్ కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా వివిధ పోస్టులకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో విద్యార్థులు తమ తమ నామినేషన్లు సమర్పించారు. ఈ ఎన్నికల్లో కెప్టెన్ వైస్ కెప్టెన్ వివిధ విభాగాలకు విద్యార్థులు పోటీలో నిలబడ్డారు.పోలింగ్ ఆఫీసర్,బూత్ ఏజెంట్లు మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటుచేసి వారి ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో విద్యార్థులు వరుస క్రమంలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు.విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ప్రజా పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి నట్లు తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంగారావు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాడుతున్న పోరాట శక్తులను గెలిపించాలి

**పి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి విజ్ఞప్తి**

**నార్కట్ పల్లి, జూలై 31 ( ప్రజా జ్యోతి ):**

జరగబోయేస్థానిక సంస్థల ఎన్నికల్లో నిన్నటి ఏనుగు లను తిన్నోళ్ల స్థానంలో, నేటి పినుగులను తింటున్నల స్థానంలో ప్రజల కోసం నిజాయితీగా పోరాడుతున్న ప్రజా పోరాట శక్తులను గెలిపించేందుకు ప్రజా పోరాట సమితి కార్యకర్తలు విశేష కృషిని సాధించి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి అన్నారు. గురువారం నార్కట్ పల్లి పట్టణంలోని జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పిఆర్పిఎస్ నాయకత్వం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ గ్రామ నాయకులు అంతా ప్రజలను పీల్చి పిప్పి చేసినవారే, వారి యెడల ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదని, గతంలో దళిత బంధు పథకాన్ని బి ఆర్ ఎస్ తన అనుయాయులకు ఇచ్చి అబ్బాసుల పాలైతే, నేడు ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కట్టబెట్టి అభాసు పాలవుతున్నారని, ఈ సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్ గోపాల్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఎస్ నాయకులు ఉయ్యాల లింగస్వామి గౌడ్, బొబ్బిలి లక్ష్మారెడ్డి, నన్నూరు శంకర్ రెడ్డి, మహేశ్వరంసుధాకర్, బర్రె సంజీవ, గ్యార సాలయ్య, పురం రాంబాబు, మామిడి సతీష్, మాచర్ల రమేష్, దొండ నరసింహ యాదవ్, గాదె లింగయ్య, చలకాని యాదయ్య యాదవ్, చల్ల వెంకటయ్య ముదిరాజ్, ఆవుల అంజయ్య యాదవ్, బైరు వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.




# కాంగ్రెస్ హామీలు అమలు చేయాలని సిపిఐ డిమాండ్

**ఆలేరు, జులై 31(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలంలోని ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంచాలని, వారికి ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలోని విలేకరులతో మాట్లాడుతూ సాగు చేస్తున్న ప్రభుత్వ భూములను పేదలకు సత్వరమే కేటాయించాలని, ఆలేరు అండర్‌పాస్ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని, అన్ని గ్రామాల్లో వాగులపై కలువట్లు ఏర్పాటు చేయాలని కోరారు. రైతుల విషయంలో ప్రభుత్వానికి బాధ్యత ఉన్నదని, రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో అమలు చేయాలని, కొత్త రుణాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, కొలనుపాక గ్రామంలోని సర్వే నంబరు 8లో ఉన్న ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు ఇంటి స్థలాలుగా కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, సిపిఐ నాయకులు పొన్నబోయిన రవి రాజు, జంగసరల పిట్టల శ్రీదేవి, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# శాగ లక్ష్మి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**మరణించిన కుటుంబాలకు బియ్యం అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి**



**ఆలేరు, జులై 31(ప్రజా జ్యోతి):**

పట్టణంలోని ఒకటవ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన శాగ లక్ష్మి, ధోనకొండ నర్సు బాయ్ కుటుంబాలను గురువారం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, ఆలేరు ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ చింతల పని సునీత శ్రీనివాస్ రెడ్డి, దోనకొండ కృష్ణ, ద్వారపు శంకర్, కాసుగంటి భాస్కర్, యాదగిరి, చింటూ, మధు, శివ, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైనసిపిఐ జిల్లా కార్యదర్శికి ఘన సన్మానం

**ఆలేరు, జూలై 31(ప్రజా జ్యోతి):**

సిపిఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణలను గురువారం ఆలేరు లో ఘనంగా సన్మానించారు. గత 29వ తేదీన వలిగొండలో జరిగిన సిపిఐ 4వ జిల్లా మహాసభలో ఎన్నికైన ఇరువురిని ఆలేరు పట్టణంలోని సీనియర్ సిపిఐ నేత అయిలి సత్తయ్య గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు, శాలువాలతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, ఎండీ ఇమ్రాన్ పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన తరువాత తొలిసారి ఆలేరుకు వచ్చిన దామోదర్ రెడ్డి, స్థానిక కమిటీ నేతల ఆత్మీయ స్వాగతానికి కృతజ్ఞతలు తెలిపారు.



# విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసినప్పుడే సరైన గుర్తింపు . హెచ్ఎం.

**నడిగూడెం, జులై 31, ప్రజా జ్యోతి:**



విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినప్పుడే సరైన గుర్తింపు లభిస్తుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన భూపతి సత్యనారాయణ గురువారం పదవీ విరమణ చేయటంతో పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన విధి నిర్వహణలో ఎవరిని నొప్పించకుండా పనిచేసుకుంటూ పాఠశాల అభివృద్ధికి సహకరించే వారిని ఉపాధ్యాయులు విద్యార్థులతో కలివిడిగా ఉండే వారని వారు పదవీ విరమణ పాఠశాలలో విడిచి వెళ్లడం ఎంతో బాధగా ఉందన్నారు. వారి శేష జీవితాన్ని సమాజ సేవకు ఉపయోగించాలని,వారు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ నేను పని చేసిన కాలంలో నాకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది కి, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు సామినేని శ్రీనివాసరావు, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, బత్తిని శ్రీనివాసరావు, వేపూరి పర్వతాలు, పాతకోట్ల లలిత, సిఆర్పి రామారావు, పాఠశాల సిబ్బంది ఏం సత్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆశీర్వాదం



**నార్కట్ పల్లి, జూలై 31( ప్రజా జ్యోతి ):**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాయం శ్యామ్ సుందర్ రెడ్డి కుమారుడిలా నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, పుల్లంల అచ్చాలు గౌడ్, సట్టు సత్తయ్య, సమద్ పాల్గొన్నారు.

# కత్రం చారిటబుల్ ఫౌండేషన్ తరపున పేద విద్యార్థులకు చేయూత




**అనంతగిరి,జులై31(ప్రజా జ్యోతి):**

అనంతగిరి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు అనంతగిరి మండలానికి చెందిన విద్యార్థిని నెమ్మాది శ్రావ్య ఐఐటీలో 3808 ర్యాంకు సాధించి కేరళలోని ఐఐటి కాలేజీలో సీటు సాధించింది అయితే శ్రావ్య తండ్రి నెమ్మాది రత్తయ్య తల్లి అనూష నిరుపేదలు కావడంతో తన కుమార్తెను చదివించే స్తోమత లేక కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డిని ఆశ్రయించారు దాంతో ఆయన శ్రావ్య ఐఐటీ ఫీజు చెల్లించడానికి అంగీకరించారు అదే విషయమై గురువారం కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు మొగలాయికోట గ్రామంలో శ్రావ్య ఇంటికి వెళ్లి ఆ ఊరు గ్రామ పెద్దల సమక్షంలో శ్రావ్య ఐఐటి మొదటి సెమిస్టర్ సంబంధించిన ఫీజు 45 వేల రూపాయలకు చెక్కును విద్యార్థిని తల్లిదండ్రులకు అందించారు అదేవిధంగా మోతే గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి సంజీవ నాయక్ కి ఢిల్లీ లో ఎన్ఐటీ లో బీటెక్ ఈసీఈ నాలుగో సంవత్సరం చదువుతుండగా అతనికి సంబంధించిన కాలేజీ ఫీజు కూడా కిష్టాపురం లోని శ్రీకాంత్ రెడ్డి స్వగృహంలో సంజీవ్ నాయక్ కి రెండు సెమిస్టర్ల కు సంబంధించి ఫీజు 90 వేల రూపాయలు చెక్ ను విద్యార్థికి అందించారు ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వారు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల ఆవరణంలో పెరిగిన పిచ్చి గడ్డికి మందు పిచికారి



**ఆత్మకూరు ఎం జూలై 31 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూర్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పిచ్చిగడ్డి అధికంగా పెరిగి విద్యార్థులకు అసౌకర్యం కలిగిస్తున్న దృష్ట్యా, శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో గురువారం రోజున గడ్డి మందు పిచికారి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ మండల విద్యాధికారి మహాదేవ రెడ్డి మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్ పాల్గొన్నారు. యువజన మండలి సభ్యులు మురారిశెట్టి వెంకటేశ్వర్లు మల్ల క్రాంతి కోరే మహేష్ నాతి వినయ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు లో కామ్రేడ్ పూనేం లింగన్న ఆరవ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి

లింగన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

**ఆలేరు, జూలై 31(ప్రజా జ్యోతి):**

సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు, అజ్ఞాత దళ నేత, కామ్రేడ్ పూనేం లింగన్న ఆరవ వర్ధంతిని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో లింగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ మాట్లాడుతూ, అడవులు, పోడు భూముల కోసం ఆదివాసీ ప్రజలకోసం ఆయన చేసిన పోరాటం చారిత్రాత్మకమని, సామ్రాజ్యవాద విధానాలను ఎదిరిస్తూ ఆదర్శవంతమైన పోరాట స్ఫూర్తిని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి, జిల్లా అధ్యక్షులు కలల్లెపు అడివయ్య, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, కట్టా సమరసింహారెడ్డి, పంజాల మురళి, చింతకింది సత్యనారాయణ, బూషె శ్రీశైలం, ఇక్కిరి సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



# కొల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించిన తహసిల్దార్

లబ్ధిదారులతో మాట్లాడుతున్న మండల ఉన్నతాధికారులు

**ఆలేరు, జూలై 31(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిని గురువారం ఆలేరు మండల తహశీల్దార్ అంజనేయులు, ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్ పరిశీలించారు. ఇందులో భాగంగా లబ్దిదారులతో చర్చించి, వారు ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో నిర్మాణ పనులు పూర్తవుతే అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడానికి అధికారులు సహకరిస్తారని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పంచాయతీ కార్యదర్శి సాయిలు, గ్రామ స్థాయి అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



# శారాజిపేటలో రేషన్ కార్డుల పంపిణీ

**ఆలేరు, జూలై 31(ప్రజా జ్యోతి):**

ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న గారి ఆదేశానుసారం గురువారం ఆలేరు మండలం శారాజిపేట గ్రామపంచాయతీ వద్ద పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు మాట్లాడుతూ, బడుగు బలహీన ఎస్సీ , ఎస్టి , బీసీ , మైనారిటీ వర్గాలకు ఉచిత ఇండ్లకు కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు ప్రజా పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి, పెండ్యాల నాగరాజు, దూడల అనిల్, మాజీ వైస్ ఎంపీపీ రవి గౌడ్, కంతి మధు, పుట్టల కిష్టయ్య, రచ్చ ఆంజనేయులు, జేరిపోతుల మల్లేష్, ఎండి రసూల్, దూడల శ్రీను, ఎల పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## :వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 1 లయన్ కె వి ప్రసాద్

**నిడమనూరు, జూలై 31(ప్రజాజ్యోతి):**



లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 1 లయన్ కె వి ప్రసాద్ అన్నారు.గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ నిడమనూరు నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బెల్దే అశోక్ ఎన్నికైయ్యాడు.లయన్స్ క్లబ్ ఆఫ్ నిడమనూరు 15వ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శాఖాపురంలోని సాయి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.అధ్యక్షుడిగా బెల్దే అశోక్ ,కార్యదర్శిగా చిత్రం అశోక్, కోశాధికారిగా వంక బ్రహ్మన్న లను వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 2 లయన్ కోడే సతీష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 1 లయన్ కె వి ప్రసాద్ హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు ప్రపంచంలోని 210 దేశాలలో విస్తృతంగా సేవలు నిర్వహిస్తున్నారు.లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వారి వెంట డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ చిలుకూరి రామకృష్ణ ,లయన్ అంకతి సత్యనారాయణ, లయన్ చేకూరి హనుమంత రావు, పంపాటి శ్రీనివాసులు, ఉన్నం చినవీరయ్య, కట్టేబోయిన గురువయ్య, ముంగి శివ మారయ్య,నేతల వెంకటేశ్వర్లు,చలసాని శ్రీధర్,సి% శీ%గిరి కొండ కిషన్, ఇంజం శ్రీధర్ , కొండ శ్రీనివాస్ రెడ్డి,మెరుగు మధు, పోశమ్ వెంకట్ రెడ్డి ,శివకోటి రాంబాబు, కొప్పోలు మట్టపెల్లి రావు,పోలె సుదర్శన్,గండికోట యాదగిరి,కాసోజు తిరుపత చారి, పోలె డేవిడ్, నందికొండ మట్ట రెడ్డి, చేకూరి వంశీ చరణ్,గొల్లపల్లి ప్రభాకర్,మేక సత్తి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రానికే ఆదర్శం కావాలి


**200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నల్గొండ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఆగస్టు 4 న భూమి పూజ**

**అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .**

**నల్గొండ జులై 31(ప్రజాజ్యోతి ప్రతినిధి):**





నల్గొండ జిల్లా కేంద్రంలోని జివి గూడెం వద్ద 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ఈ నెల 4 న భూమి పూజ నిర్వహించనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ రెసిడెన్షియల్ పాఠశాలను రాష్ట్రానికే ఆదర్శంగా ఉండేలా నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు. గురువారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నమూనా, నిర్మాణ పనుల పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి సమీక్షించారు. 5 లక్షల 58 వేల అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ పాఠశాలలో 9 వసతి గృహాలు, సిబ్బంది క్వార్టర్స్, 3000 మందికి ఒకేసారి భోజనాన్ని వండేలా వంటగది, 1280 మంది ఒకేసారి భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్ వంటి వాటితో నిర్మాణాన్ని చేపట్టనున్నారు. అంతేకాక వాలీబాల్, సెటిల్, ఫుట్బాల్ తదితర కోర్టుల నిర్మాణంతో పాటు, ఓపెన్ఎయిర్ థియేటర్, ల్యాబులు, లైబ్రరీ స్టాఫ్ రూములు, క్వార్టర్స్ ను నిర్మించనున్నారు. ఈ విషయాలన్నింటినీ టి జి ఈ డబ్ల్యు ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర మంత్రికి జిల్లా కలెక్టర్ కు వివరించారు. 22 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో హంగులతో కూడుకొని ఉండాలని మంత్రి తెలిపారు. 4 వ తేదీన నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాల మొత్తానికి విద్యుత్ సరఫరా చేసే విధంగా సోలార్ ప్యానళ్ళు ఏర్పాటు చేయాలని, పాఠశాల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, సిమెంటు అన్ని ముందే సమకూర్చుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు. భవన నిర్మాణాలలో ఏవైనా మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే ముందే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కోరారు. పనులు మొదలుపెట్టిన తర్వాత ఎట్టి పరిస్థితులలో ఆపకుండా నిరంతరం పనులను కొనసాగించి సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి అప్పగించాలని చెప్పారు. పాఠశాల పూర్తి నాణ్యతతో ఉండాలని, పాఠశాల ఆవరణలో ఎక్కడ వర్షం నీరు, ఇతర నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బోధనేతర సిబ్బందికి ముందుగా వసతి సౌకర్యం కల్పించేలా ఉండాలని, ఒక్కసారి విధ్యార్థి పాఠశాలలో అడుగుపెట్టిన తర్వాత మళ్లీ బయటికి వెళ్లకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, టీజీ ఈ డబ్ల్యు ఐడిసి డిప్యూటీ ఇంజనీర్ శైలజ, తదితరులు ఈ. సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.



# విద్యార్థులు మానసిక ప్రశాంతతను అలవర్చుకోవాలి

**– హార్ట్ ఫుల్ నెస్ శిక్షకురాలు సోమేశ్వరి**




**భూదాన్ పోచంపల్లి, జులై 31 (ప్రజాజ్యోతి)**

విద్యార్థులు ఆందోళనకు గురి కాకుండా ఉండటానికి మానసిక ప్రశాంతతను అలవర్చుకోవాలని హార్ట్ ఫుల్ నెస్ శిక్షకురాలు సోమేశ్వరి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజున హార్ట్ ఫుల్ నెస్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మానసిక ప్రశాంతత, ధ్యానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్, అధ్యాపకులు తులసి, రాజేశ్వరమ్మ, జ్యోతి, వెంకటరెడ్డి,శివశంకర్,సాయి వర్ధన్,వెంకటేశం, స్వాతి, శ్రీదేవి కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్సీసీ తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు: డీఈఓ

**విద్యార్థులకు నూతన యూనిఫాంలు అందజేస్తున్న డీఈవో**

**ఉపాధ్యాయులతో డిఇఓ**

**ఆలేరు, జూలై 31(ప్రజా జ్యోతి):**

ఎన్సీసీ ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని జిల్లా విద్యాధికారి (డీఈఓ) సత్యనారాయణ అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్సీసీ విభాగాన్ని పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎన్సీసీని సద్వినియోగం




చేసుకుని జీవితంలో మెరుగైన అవకాశాలు పొందాలని సూచించారు. జిల్లాలోని మిగతా పాఠశాలల్లో కూడా ఎన్సీసీ యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం క్యాడేట్లకు నూతన యూనిఫాంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఎన్సీసీ అధికారి దూడల వెంకటేష్, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి నరేంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు





**నార్కట్ పల్లి, జూలై 31( ప్రజా జ్యోతి ):**

మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల, ఔరవాణిగ్రామాల్లో మంజూరైన గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు, నిర్మాణ పనులకు గురువారం నకిరేకల్ శాసనసభ్యులు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రాహ్మణ వెల్లంల, ఔరవాణి గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేస్తామన్నారు. గడిచిన ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదు, రేషన్ కార్డులు జారీ చేయలేదని ప్రజా పాలనలో గూడు కోసం ఎదురుచూస్తున్న పేదవారి కోసం నియోజకవర్గంలో 3500 ఇండ్లు కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో శివన్నగూడెం బ్రాహ్మణవెల్లెంల, డిండి, నక్కల గండి, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి నీళ్లు వచ్చే ఏ ప్రాజెక్టును పూర్తి చేయలేదని ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్రాహ్మణ విల్లముల ప్రాజెక్టును పూర్తి చేసి నేడు కాలువల ద్వారా సాగునీరు అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు మీద వివక్ష చూపారని ఈ రాష్ట్రాన్ని గత పాలకులు అన్ని రకాలుగా చేశారని, నీళ్ల విషయంలో బంక చర్ల ప్రాజెక్టు విషయంలో నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కి లాభం చేకూరే ప్రయత్నం చేశారని వాపోయారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయితరాజు యాదయ్య, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, పబ్బతి రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిరుమర్తి ధర్మయ్య, బుడిగే స్వామి, ఎస్సీ సెల్ చైర్మన్ చిరుమర్తి ఉపేందర్ పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం

**మునగాల జూలై 31 (ప్రజా జ్యోతి):-**

పేదవారికి కడుపు నింపే ఆహార భద్రత కల్పించే సన్నబియ్యం,నూతన రేషన్ కార్డుల కార్యక్రమాన్ని మించిన సంక్షేమ పథకాలు తెలంగాణలో తప్ప ఏ రాష్ట్రంలో లేవని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు.మండలంలో తాడ్వాయి గ్రామంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తులు మీసేవ ద్వారావచ్చిన దరఖాస్తులు పరిశీలన చేసి వాటి ఆధారంగా ప్రతి ఒక్కరికి రేషన్



కార్డులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన వారందరికీ సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు,మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సోమపంగు గోపి,యూత్ నాయకులు జిల్లేపల్లి వినయ్, రేషన్ డీలర్ కస్తాల లక్ష్మి, మాజీ వార్డు సభ్యురాలు మచ్చ మంగతాయరమ్మ,కె లింగయ్య, లబ్ధిదారులకు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం కింద ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ జులై 31(ప్రజాజ్యోతి ప్రతినిధి):**





భవిష్యత్తు తరాల బాగును దృష్టిలో ఉంచుకొని వనవ ుహోత్సవం కింద ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటడం తప్పనిసరి అని, రానున్న తరాలు కాలుష్యం బారిన పడకుండా ఉండేందుకు చెట్లే ఆధారమని, అందువల్ల ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని చెప్పారు. వనమహోత్సవం కింద జిల్లాకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, ప్రత్యేకించి ఆయా శాఖలు వాటి కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. వర్షాకాలం పూర్తయ్యేలోపే మొక్కలు నాటడం పూర్తిచేయాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం మంత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ మండలం, వెలుగు పల్లి గ్రామానికి చెందిన రిషికేశ్ పిడుగుపాటుకు మరణించగా వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద యాప్ లు ఇన్ స్టాల్ చేయవద్దు

## ఎస్సై వి యుగంధర్ గౌడ్

**వలిగొండ జులై 31 (ప్రజా జ్యోతి)**




వాట్సప్ ద్వారా వచ్చిన అనుమానస్పద ఫైళ్లను ఓపెన్ చేయొద్దని వలిగొండ సబ్ ఇన్స్పెక్టర్ వి.యుగంధర్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో అనుమానాస్పద యాప్ లు ఇన్స్టాల్ చేయవద్దని నకిలీ ట్రాఫిక్ చాలన్ లింక్స్ నమ్మవద్దని తెలిపారు. వాట్సాప్ లో నకిలీ ట్రాఫిక్ చాలన్లు ఆర్టీవో ట్రాఫిక్ చాలన్ యాప్ పేరిట నకిలీ ఫైళ్లను వాట్సాప్ ద్వారా పంపిస్తూ ప్రజలను మోసం చేయాలని సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారని, ఈ ఫైల్ ఇన్స్టాల్ చేస్తే మీ ఫోన్ పూర్తిగా నేరగాళ్ల నియంత్రణలోకి వెళ్తుందని, బ్యాంక్, ఎస్ఎంఎస్ కార్డు సమాచారం ప్రమాదంలో పడుతుందని అలాంటి యాప్లను క్లిక్ చేస్తే మొత్తం ఖాతా ఖాళి అవుతుందని తెలిపారు. అలాంటి సంఘటనలు జరిగినప్పుడు 1930, లేదా 8712662666, 871266211 1నెంబర్ కు కాల్ చేయాలనీ ఎస్సై యుగంధర్ గౌడ్ ప్రజలకు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## -జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్

**అనంతగిరి,జులై31(ప్రజాజ్యోతి):**

అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు ప్రబులుతున్న దృష్ట్యా గ్రామాల్లో సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు వ్యాధి నిరోధక టీకాల విభాగంలో ఉన్న ఐ ఎల్ ఆర్ డీఫ్రిజిలను తనిఖీ చేసి వ్యాక్సిన్ క్యారియర్లో ఐస్ ప్యాక్స్ ను కండిషన్ చేసిన అనంతరం వ్యాక్సిన్ క్యారియర్ తీసుకువెళ్లాలని , కోల్డ్ చైన్ ను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని అన్నారు వారి వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పుష్పలత ,పిహెచ్ఎన్ అనంతలక్ష్మి ,స్టాఫ్ నర్స్ ధనలక్ష్మి, ఫార్మసిస్ట్ కృష్ణ సిబ్బంది ఉన్నారు.



# సెలఫోన్ కు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి...!

మిర్యాలగూడ,జూలై31, (ప్రజాజ్యోతి): విద్యార్థులు, యువత సెల్ ఫోన్ కుచెడు అలవాట్లకు దూరంగా ఉండాలని షి టీం ఎస్ఐ వెంకటేశ్వర్లు కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం గురువారం పట్టణంలోని స్థానిక కాకతీయ పాఠశాలలో షిటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నేటి యువత,విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసై జీవి తాలను నాశనం చేసుకుంటు న్నారన్నారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడి ఆరోగ్యాలు, జీవితాలను నాశనంచేసుకుంటున్నారన్నారు. అలాంటి వాటికి విద్యార్థు లు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు సెల్ ఫోన్ల ఆకర్షణలో కొత్త పరిచయాలు చేసుకొని ఆకర్షితులౌతున్నా రన్నారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత వివరాలను ఇవ్వకూ డదని కోరారు. ముఖ్యంగా కొత్త లింకులను ఓపెన్ చేయొద్ద న్నారు. బాలికలు అపరిచితుల పట్లఅప్రమత్తంగాఉండాలన్నారు. ఎవరైనా యువకులు పోకిరిలు వేధిస్తే పోలీసులకు సమాచార%శీ% ఇవ్వాలన్నారు. విద్యార్థులు చట్టాలపై అవగా హనపెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు ఎండి షరీఫ్, ప్రభాకర్, మహిళా కానిస్టేబుల్ రాజేశ్వరి, రవి, అయూబ్ లు పాల్గొన్నారు.



# మైనర్ బాలికను మోసం చేసిన నిందితునికి జైలు మరియు జరిమాన

**21 సంవత్సరాలు జైలు శిక్ష 30000 జరిమానా**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ జులై 31(ప్రజా జ్యోతి)**

మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసి మోసం చేసిన నిందితుడుకి జైలు శిక్ష మరియు జరిమానా విధించిన ఎస్సీ ఎస్టీ కోర్ట్. నార్కట్పల్లి మండల పరిధికి చెందిన వలిగొండ వెంకన్న తండ్రి నర్సింహ, కట్టంగూర్ మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతి చేసి మోసం చేసినందుకు గాను నిందితునికి 21 సంవత్సరాల జైలు మరియు జరిమాన విధించడం జరిగిందని జిల్లా ఎస్పి తెలిపారు. 2018 వ సంవత్సరంలో నిందితుడు నార్కట్పల్లి మండలానికి చెందిన వాడపల్లి వెంకన్న,కట్టంగూర్ మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను పరిచయం చేసుకొని మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకొని గర్భవతి చేసిన తర్వాత పెళ్ళి చేసుకొననీ మోసం చేయడంతో బాధితురాలు పిర్యాదు మేరకు కట్టంగూర్ పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి కోర్ట్ లో ఛార్జ్ సీట్ దాఖలు సమర్పించగా వాదోపవాదల అనంతరం నిందితునికి మొత్తం 21 సంవత్సరాలు జైలు మరియు 30000 జరిమాన మరియు బాధితురాలికి 10,00,000 (పది లక్షల రూపాయలు) ఇవ్వాలని పోక్సో చట్టం ద్వారా పరిహారం త్వరితగతిన చెల్లింపును చేయాలని డి ఎల్ ఎస్ ఏ ఆదేశించింది. ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్,యస్.ఐ బి.రంజిత్, సీఐ క్యాస్ట్రో, ప్రస్తుతం శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి,యస్. ఐ రవీందర్ కట్టింగూర్ పీఎస్,పి పి వేముల రంజిత్ కుమార్,సి డి ఓ రువ్వా నాగరాజు, భరోసా లీగల్ ఆఫీసర్ కల్పన, లైజన్ అధికారులు,నరేందర్, మల్లికార్జున్, జిల్లా ఎస్పీ అభినందించారు.

# జిల్లాస్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలలో బంగారు పతకం సాధించిన ఆఫీఫా ఫర్విన్

**మిర్యాలగూడ,జులై 31, (ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడపట్టణంలోని బీసీ భవన్ లో గురువారం జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్, జూడో పోటీలలోమిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపురం జెడ్పిహెచ్ఎస్ లో 10 వ తరగతి విద్యార్థిని అఫీఫా ఫర్విన్ 48 కిలోలవిభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైంది. అదేవిధంగా ఇదే పాఠశాలకు చెందిన 6 వ తరగతి విద్యార్థి అబ్దుల్ రహమాన్ 50 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్,6 వ తరగతి విద్యార్థి ఎండి ఫర్హాన్ 30 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జూడో జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ పర్వేజ్, పాఠశాల పిఈటి అష్రఫ్ అహ్మద్, ఉపాధ్యాయుడు అయూబ్ ఖాన్ తదితరులు హాజరై విద్యార్థులకు అభినందించారు.



# జిల్లా క్లూస్ టీమ్ నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్




**సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేర దర్యాప్తులో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చు ఎస్పి**

**నల్గొండ జులై 31(ప్రజా జ్యోతి)**



జిల్లా క్లూస్ టీమ్ కి కేటాయించిన నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించి మాట్లాడుతూ.. ఇక నుంచి నేరం జరిగిన ప్రదేశానికి క్లూస్ టీం త్వరితగతిన చేరుకొని,నేర నమూనాలను సేకరించుటకు నూతన సాంకేతిక టెక్నాలజీతో డి.ఎన్.ఎ.శాంపిల్ కలెక్షన్ కిట్, రక్త నమూనా మరియు సేమన్ కలెక్షన్ కిట్, నార్కోటిక్ డిటెక్షన్ కిట్, పేలుడు పదార్థాల డిటెక్షన్ కిట్, ఎల్.ఈ.డీ. సెర్చ్ లైట్, గ్యాస్ డిటెక్టర్, నేర ఆధారాలను భద్ర పరచి ఫోరెన్సిక్ సేఫ్ డ్రాయింగ్ క్యాబినెట్ లాంటి అన్ని సదుపాయాలు ఈ వాహనంలో కలిగి ఉంటాయని అన్నారు. ఎప్పుడైన హత్యలు ,మానభంగాలు, అనుమానస్పద మరణాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు,దొంగతనాలు జరిగినప్పుడు ఈ పరికరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ నేర దర్యాప్త విషయంలో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. అన్ని సదుపాయాలు ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనం లో ఉండడం వలన నేర పరిశోధన సులభతరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్ ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు డిసిఆర్బి సీఐ శ్రీను నాయక్,ఆర్.ఐలు సూరప్ నాయుడు, సంతోష్,నరసింహ క్లూస్ టీమ్ ఇంచార్జి ఎస్.ఐ శివ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 1న హుజూర్ నగర్ లో జరిగే చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహాక సభను జయప్రదం చేయండి

**అనంతగిరి,జూలై31(ప్రజా జ్యోతి):**

కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండలంలో అమీనాబాద్ గ్రామంలో గురువారం రోజున వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగుల గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపూరి రాజు మాదిగఎం ఎస్ పి, జిల్లా అధికార ప్రతినిధి, ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి,వి హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలత చౌదరి పాల్గొని అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు,పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15000 రూపాయలు పెన్షన్ పెంచాలని ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పింఛన్ల మహా గర్జన సభను జయప్రదం చేయుట కొరకే ఆగస్టు 1 న హుజూర్ నగర్ (లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్) లో వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ల జిల్లా మహాసభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు కాబట్టి ఈ యొక్క సభకు పెద్ద ఎత్తున వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు ఆసరా పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎం పి ఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు,వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలుదొంగరి కృష్ణమూర్తి, బొంకురి నర్సమ్మ, సుంకరి లక్ష్మీనరసయ్య, ముత్తినేని తదితరులు పాల్గొన్నారు



# ఎస్సి వర్గీకరణకై జీవితం దారపోసిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, జులై 31 (ప్రజాజ్యోతి)**

30 సంవత్సరాల సుదీర్ఘ ఎస్సి వర్గీకరణకై జీవితం దారపోసిన అమరవీరుల కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో ముందు వరుసగా ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఫోరం సభ్యులు చిలకమర్రి గణేష్ అన్నారు. భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ వర్గీకరణ కోసం మొదటి తరం ఉద్యమ సేవకులు కుక్క చంద్రయ్య, గురు మైసయ్య మాదిగ చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పువ్వులా మాలలు వేసి నివాళు లర్పిస్తూ ఆ కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఫోరం సభ్యులు చిలకమర్రి గణేష్ మాదిగ, సుక్క సుదర్శన్ మాదిగ, బొడ్డు నర్సింగరావు మాదిగ, కురు బిక్షపతి మాదిగ, సత్యవతి మాదిగ, కుమార్ మాదిగ, కుక్క బిక్షపతి మాదిగ, ఓట్ల యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రకటించినపెన్షన్ల పెంపు హామీని తక్షణమే అమలు చేయాలి

**మునగాల జులై 31 (ప్రజా జ్యోతి):-**



నేడు హుజూర్నగర్ లోనిర్వహించే చేయూత పెన్షన్ దారుల సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల రాష్ట్రనాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, పిలుపునిచ్చారు, గురువారం మండల పరిధిలోని కలకోవ, బారాఖాత్ గూడెం, గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించి, వారు మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భవిష్యత్తు పోరాటాలకు గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని, ఆగస్టు 1న హుజూర్నగర్ లో వికలాంగుల చేయూత పింఛన్దారుల మహాసభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# కబ్జా దృష్టి మరల్చేందుకు... బస్సు తగలబెట్టారు...!

### ఆర్టీసీ బస్సు దగ్ధం కేసులో నిందితుల అరెస్ట్,రిమాండ్



**మిర్యాలగూడ, జులై 31,(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసిన పాత నేరస్తులు... ఆ విషయం బయటకు పొక్కడంతో దాన్ని దృష్టి మరల్చేందుకు.. ఏకంగా ఆర్టీసీ బస్సును తగలబెట్టారు. ఈ కేసులో ఇరువురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానికంగా స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితులను హాజరు పరిచి కేసు వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామానికి చెందిన పాత నేరస్తులైన కుసుమ సుదర్శన్ రెడ్డి, తన స్నేహితుడైన తంగేళ్ల జానకి రెడ్డి తో కలిసి బస్సును దగ్ధం చేసినట్లు తెలిపారు. సుదర్శన్ రెడ్డి ఇటీవల గ్రామంలోని సబ్ స్టేషన్ పక్కన ఉన్న స్థలాన్ని కబ్జా చేశాడు. ఈ విషయం బయటికి పొక్కడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామస్తులు ఈ విషయం చర్చించుకోకుండా వారి దృష్టి మరల్చేందుకు జులై 23 వ తారీఖున స్కూల్ ఎదుట పార్కింగ్ చేసి ఉన్న నైట్ హాల్ట్ ఆర్టీసీ బస్సును తన స్నేహితుడు జానకిరామ్ రెడ్డి తో కలిసి తెల్లవారుజామున డ్రైవర్ ద్వారం గుండా లోనికి ప్రవేశించి వెంట తెచ్చుకున్న డీజిల్ చల్లి నిప్పు అంటించారు. దీంతో బస్సు దగ్ధమైపోయింది. అనంతరం గ్రామం విడిచి పారిపోయారు. దర్యాప్తు ప్రారంభించిన రూరల్ పోలీసులు గురువారం గ్రామ శివారులో నిందితులను అదుపులోకి తీసుకొని, రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. నిందితులు ఇరువురిపై గతంలో అనేక కేసులు నమోదై ఉండటంతో, ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇరువురిపై రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు తెలిపారు

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన హాఫీజ్ ఖాన్

**నల్గొండ జులై 31 (ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణంలో నే కాకుండా నియోజకవర్గం మొత్తం అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు మంత్రి కోమటిరెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అలాగే కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తున్న సీనియర్ నాయకులకు ఎన్నో విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని అన్నారు. అలాగే సీనియర్ నాయకులైన డాక్టర్ హాఫీజ్ ఖాన్ కు నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అవకాశం కల్పించిన విషయం అందరికీ తెలిసిందే. ఇటీవల నియామకమైన యం.ఏ హాఫీజ్ ఖాన్ గురువారం నాడు ఆయన బాధ్యతలు స్వీకరించారు.



అనంతరం వారు మాట్లాడుతూ.. అన్ని వర్గాలకు మతభేదం లేకుండా సంస్థని ముందుకు తీసుకు వెళ్ళే విధంగా పనిచేస్తానని ఆఫీస్ ఖాన్ వెల్లడించారు సందర్భంగా ఆయన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రహీం ఖాన్ సమద్ ఇంతియాజ్ అలీ ఇబ్రహీం మాజీ జెడ్పిటిసి వంగురి లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మలమోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్, షరీఫ్ హైమద్ ఖాన్, ఖయ్యూం బాబా మరియు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తీగల శంకరయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవం



### ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు

### 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తి లోనే

**నల్గొండ టౌన్ జులై 31(ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణ కేంద్రంలోని బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానఉపాధ్యాయులు తీగల శంకరయ్య పదవి విరమణ పొందుతున్న సందర్భంగా, ఈ రోజు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్ రెడ్డి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు బొమ్మపాల గిరిబాబు ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ...తీగల శంకరయ్య గత 35 సంవత్సరాల నుండి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని అన్నారు. సౌమ్యులు, వివాద రహితులుగా వ్యవహరించి, చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అందరితో కలివిడిగా ఉంటారని, ఉపాధ్యాయ సంఘంలో నిబద్దత కలిగిన వారిలో శంకరయ్య ఒకరని తెలిపారు. వారి శేషజీవితం ఆయురారోగ్యలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షి%శీ %చారు. ఈ సందర్భంగా తీగల శంకరయ్య మాట్లాడుతూ.. నాకు సన్మానం చేసినందుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ శుభాకాంక్షలు తెలిపరు. విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైనదని ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి చెడు మార్గాలకు పోకుండా తల్లిదండ్రులు, గురువులు చెప్పే విధంగా ప్రవర్తించి మంచిగా ఉండాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన విద్యార్థులకు సందేశం ఇచ్చారు. అనంతరం పలువురు, శంకరయ్య- యామిని దంపతులకు పుష్పగుచ్చులు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పీఆర్ టీయు జిల్లా అధ్యక్షులు కాలం నారాయణ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు డాక్టర్ వై శ్యాంసుందర్ రెడ్డి ఏ వి ఆర్ వినాయక్ వ్యాయామ ఉపాధ్యాయులు బొమ్మపాల గిరిబాబు, దామ శశాంక్ రెడ్డి, రాములు, ఖలీం, ప్రసన్న, సుధారాణి ,లింగయ్య, కృష్ణకుమారి ,శ్రీకాంత్, చంద్రకళ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

### మర్రిగూడ ఎంపీడీవో మునయ్య కు షో కాజ్ నోటీసులు జారీ

### ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ

**నల్గొండ జులై 31(ప్రజాజ్యోతి ప్రతినిధి):**





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గ్రౌండింగ్ లో నిర్లక్ష్యం వహించడంతో పాటు, పి ఎం ఏ వై గ్రామీన్ ఆన్ లైన్ ఎంట్రీ వివరాల నమోదులో కూడా నిర్లక్ష్యం వహించిన కారణంగా మర్రిగూడ ఎంపీడీవో మునయ్య కు షో కాజ్ నోటీసులు జారీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం మునుగోడు ఎంపీడీవో కార్యాలయంలో చండూరు డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా మర్రిగూడ ఎంపీడీవో మునయ్య ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ లో నిర్లక్ష్యం వహించారని అంతేకాక తప్పనిసరిగా నమోదు చేయాల్సిన వివరాలను సైతం ఆన్లైన్లో నమోదు చేయడం లేదని తెలిపారు. అందువల్ల షో కాజ్ నోటిస్ జారీ చేసినట్లు తెలిపారు. చండూరు డివిజన్లో సోమవారం నాటికి ఇండ్ల గ్రౌండింగ్ 50 శాతం పురోగతి తీసుకురావాలని చెప్పారు. ఇళ్లు మంజూరై కట్టుకునేందుకు ఆర్థికంగా స్తోమత లేని లబ్ధిదారులను గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఎల్ 3 నుండి ఎల్ 1 కు వచ్చే లబ్ధిదారుల జాబితా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎట్టి పరిస్థితులలో జాబితాలో అనర్హులు రావడానికి వీలులేదని తెలిపారు. భూభారతిపై కూడా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమీక్ష అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేసి వైద్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ఓపి, మందులు స్టాక్ రిజిస్టర్ ను, ఇతర వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఎంపీడీవో, తహసిల్దార్, ఇతర అధికారులు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శుల పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ

**వలిగొండ జులై 31 ప్రజా జ్యోతి**

మండలం పరిధిలోని చిత్తపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి కుమారుడు సురేందర్ రెడ్డి సుస్మిత రెడ్డి వివాహం గురువారం వీరవల్లి గ్రామంలోని సన్ రైస్ కన్వెన్షన్ లో జరగగా అవివాహానికి భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

